

వివేకానందనగర్‌లోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి అనంతరం మొక్కలు నాటుతున్న బీఆర్‌ఎస్ నేతలు వెంకటేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ భవాని , డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్,



చైతన్యపురి బీఆర్‌ఎస్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, మహేశ్‌యాదవ్

# స్వరాష్ట్ర సాధకుడు కేసీఆర్

- ఘనంగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టిన నాయకులు
- పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్న నేతలు

తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు 71వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం, ఎల్బీనగర్, మలక్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. వృద్ధులకు, అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. పలు చోట్ల మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని నేతలు కొనియాడారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

–ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట



మొక్కను నాటుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి కమలారెడ్డి



విద్యార్థులతో కేక్ కట్ చేసిన బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివప్రకాశ్, చైతన్యపురి డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్



బడంగ్‌పేటలో కేక్ కట్ చేస్తున్న రామిడి రామిరెడ్డి, తదితరులు



మహేశ్వరంలో మొక్కలు నాటుతున్న రాజు నాయక్, తదితరులు



వీరన్నగుట్ట కాలనీలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి



జల్‌పల్లిలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ముస్లిం మైనార్టీ నేతలు



దిల్‌సుఖ్‌నగర్ కనకదుర్గా దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొడుతున్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, మహేశ్‌యాదవ్



హరిపురి కాలనీ పార్కులో మొక్కలు నాటుతున్న పెండ్యాల నగేశ్, అరవింద్‌శర్మ





సరూర్‌నగర్ చౌడీ వద్ద కేక్‌కట్ చేస్తున్న లోకసాని కొండల్‌రెడ్డి, నాయకులు



అల్కాపురి ప్రభుత్వ పాఠశాలలో పరీక్షల ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న అరవింద్‌శర్మ, నగేశ్



మీర్‌పేట్‌లో కేక్ కట్‌చేసి పంచిపెడుతున్న బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్కాల కామేశ్‌రెడ్డి



కందుకూరు దెబ్బడగూడలో విద్యార్థులతో కేక్ కట్ చేయిస్తున్న మాజీ సర్పంచ్ జంగయ్య



కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు




మారుతీనగర్‌లో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి



బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో మొక్కలు నాటుతున్న లక్ష్మారెడ్డి అరవింద్‌రెడ్డి తదితరులు




నందనవనంలో కేక్ కట్ చేస్తున్న డివిజన్ అధ్యక్షుడు సత్యం చారి, మాజీ కార్పొరేటర్ పద్మనాయక్, తదితరులు



హయత్‌నగర్‌లో వృద్ధులు, కార్మికులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ తిరుమల్‌రెడ్డి



మలక్‌పేట ఏరియా దవాఖానాలో రోగులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న నాయకుడు శ్రీధర్‌రెడ్డి



ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నేతలు

## మహనీయుల త్యాగాలు వెలకట్టలేం



పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 17: మహనీయుల త్యాగాలు వెలకట్ట లేనివని మాజీమంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 39 వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ మదారి సురేఖ రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ స్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆమె ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు తీగల విక్రం రెడ్డి, అరకల భూపాల్ రెడ్డి, సిద్ధాల లావణ్య బీరప్ప, అంజయ్య, ఏనుగుల అనిల్ కుమార్, బీరప్ప, నేతలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామాంజనేయ ఆలయ వార్షికోత్సవం



బడంగ్ పేట, ఫిబ్రవరి 17: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీతారామాంజనేయ దేవస్థానం పదో వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి , మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

కందుకూరు, ఫిబ్రవరి,17: మండలంలో తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జగన్మోహన్ రెడ్డి, మండల పరిషత్ అధికారి సరిత సూచించారు. సోమవారం మండల పరిషత్ సమావేశపు హాలులో పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పైపులైన్లతో పాటు విద్యుత్ సమస్యలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ గీత, ఏఈలు శారద ,శ్రీహరి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం



కందుకూరు, ఫిబ్రవరి ,17 :కందుకూరు మండలం గ్రామ పంచాయతీల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా కందుకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సమావేశమైన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కొత్తగూడ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, బాచుపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా మహేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, కార్యదర్శులుగా రాఘవేందర్, సురేందర్, శ్రీహరి, ఈసీ మెంబర్ గా సెల్వమణిలను ఎన్నుకున్నారు. ఎంపీడీవో సరిత, ఎంపీహెచ్‌ఓ గీత, రాజు గౌడ్ పాల్గొన్నారు.

## షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్,ఫిబ్రవరి 17: సైదాబాద్ మండల పరిధిలోని పలువురికి షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు రూ. 76 లక్షల 8 వేల 816 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు శ్రీనివాస్ రెడ్డి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఏజెంట్‌లా కమిషనర్ సరస్వతి



కమిషనర్ సరస్వతిని నిలదీస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

బడంగ్ పేట, ఫిబ్రవరి 17: బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌లా పని చేస్తుందని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాముడి రామురెడ్డి ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బడంగ్‌పేటలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కావాలనే కమిషనర్ సరస్వతి మున్సిపల్ సిబ్బంది చేత తొలగించడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెసు నాయకులు పెట్టిన ఫ్లెక్సీలు, హోర్డింగులు నెలలు గడుస్తున్నా ఎందుకు తొలగించ లేదని ప్రశ్నించారు. ఒక ఉద్యమ నాయకుడు, తెలంగాణ సాధించిన వ్యక్తి ఫ్లెక్సీలు వేస్తే మీరు ఎలా తొలగిస్తారు అని కమిషనర్‌ని నిలదీశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, అర్జున్, ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్ద బావి ఆనంద్, బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, సంతోష్, శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్ట్, రిమాండ్

మన్సూరాబాద్, ఫిబ్రవరి 17: రాత్రి సమయాల్లో ఇండ్లలోకి చొరబడి దొంగతనానికి పాల్పడుతున్న పాత నేరస్థుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, భరత్ నగర్ కాలనీకి చెందిన గంప అర్జున్ రాత్రి సమయాల్లో కాలనీలో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి దొంగతనాలు చేస్తుంటాడు. ఈనెల 16న భరత్‌నగర్ కాలనీ, రోడ్ నెంబర్ 2 లో రెండో అంతస్తు లో తెరచి ఉన్న కిటికీలో నుంచి ఓ ఇంట్లోకి తాడు సహాయంతో ప్రవేశించి దొంగతనం చేసేందుకు ప్రయత్నించాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. భరత్ నగర్ కాలనీలో సోమవారం ఉదయం నిందితుడు అర్జున్ సంచరిస్తుండగా అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పదిమందిపై కేసు

మలక్ పేట, ఫిబ్రవరి 17: మలక్ పేట ట్రాఫిక్ పోలీసులు దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10 మంది వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రకుమార్, మలక్ పేట ట్రాఫిక్ ఇన్‌చార్జి ఇన్ స్పెక్టర్ నరసింహనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడ్డ వాహన చోదకులపై కేసు నమోదు చేసి మలక్ పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.